# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 333 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం ● 17, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్..

**ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు**

**మాజీ మంత్రి,ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి**



**మహేశ్వరం,జూన్16(నమస్తే ఉదయం):** త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) సందర్భంగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ముస్లిం సోదరులకు శు భాకాంక్షలు తెలిపారు.దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని మిగతా.. 2లో

# ఒకేసారి మాఫీ

- రుణమాఫీ కటాఫ్ ఖరారు!
- 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు
- ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల మాఫీ.. ఒకే విడతలో
- రూ.35 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా
- భూమి పాస్‌బుక్, రేషన్, ఆధార్ ప్రామాణికంగా అర్హత
- పీఎం కిసాన్ అందని వారికి వర్తింపజేయాలా? వద్దా?..
- అన్నదానిపై పరిశీలన.. కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు



**హైదరాబాద్, జూన్ 16 (నమస్తే ఉదయం):** రైతుల రుణమాఫీ విషయంలో కృతనిశ్చయంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. ఇందుకు అవసరమైన ప్రణాళికలను వేగంగా రూపొందిస్తోంది. ఇప్పటికే నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించగా.. తాజాగా కటాఫ్ తేదీపైనా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న రైతులకు రూ.2 లక్షల చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ కటాఫ్ తేదీ ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ.35 వేల కోట్ల మేర నిధులు అవసరమవుతాయని కూడా అంచనాకు వచ్చినట్లు సమాచారం. కాగా, రుణమాఫీకి అర్హులైన రైతు కుటుంబాలను గుర్తించేందుకు భూమి పాస్‌బుక్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులను ప్రామాణికంగా విడత లుగా కాకుండా.. ఒకేసారి మాఫీ రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఒకేసారి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో విడతకు రూ.25 వేల చొప్పున నాలుగు విడతల్లో రూ.లక్ష మాఫీ చేసినప్పటికీ పలు ఇబ్బందులు తలెత్తాయి.

అసలు రుణంలో నుంచి కొంత మొత్తాన్ని మాఫీ చేయగా, మిగిలిన రుణానికి వడ్డీ పడింది. దాంతో ప్రభుత్వం చెల్లించింది కేవలం వడ్డీలకే సరిపోయింది తప్ప.. రైతులకు పెద్దగా న్యాయం జరగలేదు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ అంశాన్ని పరిగణన లోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేయాలని యోచిస్తోంది. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయంలో ఉంది. ఇక, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంలో అనర్హులుగా ఉన్నవారికి రుణమాఫీ అందించాలా? లేదా? అన్నదానిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పీఎం కిసాన్‌లో కేంద్ర ప్రభుత్వం అందించే సాయం.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారికి అందడంలేదు. దీంతో రుణమాఫీ విషయంలోనూ అదే విధానాన్ని అమలు చేస్తే ఎలా ఉంటుందన్న విషయాన్ని పరిశీలిస్తోంది. వీటన్నింటిపైనా కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు ఖరారు చేయనుంది.

మిగతా.. 2లో



మొబైల్ చూస్తున్న వ్యక్తి ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్

## ఒడిషాలో కొత్తగా సీఎంగా బాధ్యతలు తీసుకున్న మోహన్ మజ్జి

**ఒడిషా,జూన్ 16(నమస్తే ఉదయం):** ఒడిషాలో కొత్తగా సీఎంగా భాద్యతలు తీసుకున్న మోహన్ మజి ఇల్లు మొబైల్ చూస్తున్న వ్యక్తి సీఎం.ఇది బీజేపీ పార్టీ కార్యకర్త నిజాయితీ,పార్టీ నిబద్ధత.ఈ రోజులో ఒక్క గల్లీలో చోట మోట రాజకీయ చెంచాగాలే అటు ఇటు సేసి పెద్ద పెద్ద బంగ్లా లో ఉంటున్నవారికి ఈ పోస్ట్ అంకితం.

## రాజాసింగ్ అదుపులోకి..?

**ముంబై నుంచి శంషాబాద్‌లో**

**దిగగానే అడ్డుకున్న పోలీసులు**

**మెదక్ వెళ్తున్నారన్న సమాచారంతోనే..**



**శంషాబాద్ రూరల్, జూన్ 16(నమస్తే ఉదయం):** మెదక్‌లో చోటుచేసుకున్న అల్లర్ల నేపథ్యంలో పోలీసులు గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన మెదక్ వెళు తున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆయన ఆదివారం ఉదయం ముంబై నుంచి శంషాబాద్ విమానాశ్రయం చేరుకోగానే ఆర్జీఐఏ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాను మెదక్ వెళ్లడం లేదని, మియాపూర్‌లోని ఆస్పత్రిలో ఉన్న బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్నానని రాజాసింగ్ చెప్పారు.దానికి మొదట పోలీసులు ససేమిరా అన్నా చివరకు ఆస్పత్రికి వెళ్లేందుకు అనుమతిచ్చారు. ఆయన వెంట పోలీసులు కూడా వెళ్లారు. అక్కడ నుంచి ఆయన్ను ఇంటికి తీసుకెళ్లారు. తాను మెదక్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.



పరీక్షకు ఆలస్యం కావడంతో బైక్‌పై తీసుకువెళ్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్



ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్

**రాజేంద్రనగర్, జూన్16(నమస్తే ఉదయం):** ట్రాఫిక్ పోలీసులు అంటే చలాన్‌లు వేయడం వరకే పరిమితం అనుకుంటే పొరపాటు చేసినట్లే .....ట్రాఫిక్ పోలీసులు నిత్యం రోడ్లపై నిలబడి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడడంలో తమ వంతు ప్రయత్నం చేస్తుంటారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఒక అడుగు ముందుకు వేసి ఆదివారం యూపీఎస్సీ పరీక్ష రాయడానికి వచ్చిన యువతికి పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ఆలస్యం కావడంతో ఆందోళన పడుతున్న ఆమెతో మాట్లాడి తన బైకుపై పరీక్ష కేంద్రం వరకు వదిలి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్‌ను నెటిజన్లు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికాదులు బిల్లా కిరణ్‌తో పాటు పలువురు సురేష్‌ను అభినందించారు.

## నీట్‌పై మాట్లాడరేం?

**కేంద్రం నిర్లక్ష్య వైఖరిని వీడాలి.. సమగ్ర విచారణ జరిపించాలి**

**అక్రమాల బాధ్యులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలి**

**కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ**




**హైదరాబాద్, జూన్ 16 (నమస్తే ఉదయం):** నీట్ నిర్వహణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మిగతా.. 2లో





# యోగ సాధనతో శరీరానికి కావలసిన ప్రాణశక్తి,రక్త ప్రసరణ అందుతుంది..


### విద్యార్థులకు యోగా పోటీలు..

### మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ

**రాజేంద్రనగర్,జూన్16(నమస్తే ఉదయం):** యోగ సాధనతో శరీరానికి కావలసిన ప్రాణశక్తి,రక్త ప్రసరణ పుష్కలంగా అందుతాయని మాజీ కౌన్సిలర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.శ్రీ రామకృష్ణ యోగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం బాబుల్ రెడ్డినగర్‌లోని డాక్టర్ పోతన్న విద్యార్థులు, యువతి,యువకులకు యోగ పోటీలు ఉచితంగా నిర్వహించారు.యోగ ద్వారా వారి నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలిసే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రతిరోజు సాయంకాలం డాక్టర్ పోతన కుటుంబం ఉచితంగా యోగ శిక్షణను శ్రీ రామకృష్ణ యోగ సెంటర్ లో నేర్పిస్తున్నారు.

ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థులు, యువతి, యువకులకు యోగ పోటీలు నిర్వహించారు.యోగ పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్,సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఎస్.వెంకటేష్ కురుమ హాజరయ్యారు.ఈ పోటీలలో నైపుణ్యం ప్రదర్శించి గెలుపొందిన వారికి ఎస్.వెంకటేష్ కురుమ చేతుల మీదిగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ... యోగాసనాలతో అవయవ పటుత్వం పెరుగుతుందని తెలిపారు.యోగాసనాల పూర్తి ఫలం దక్కించుకోవాలంటే యోగాభ్యాస ప్రయోజనాల పట్ల అవగాహన ఏర్పరుచుకోవడం అవసరమన్నారు.

అనంతరం బహు మలు గెలుపొందిన బాలబాలికలు ఎం.అంజలి,సోనం కుమారి, హరిత, కరిష్మా, మధు, కృష్ణ, జగదీష్, నందీశ్వర్, రాహుల్,అభిషేక్,రామకృష్ణ మఠం నిర్వాహకులు జస్పాల్ సింగ్,డాక్టర్ పోతన్న, ఆయన కుమార్తె అనూషలను మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జేస్పాల్ సింగ్,డాక్టర్ పోతున్న,యోగ గురువులు మూల్చంద్,జి.శర్మ,అజిత్ సింగ్,అరవింద్ వెంకటేష్, ప్రవీణ్ కుమార్, సత్పర్ శర్మ, ఆర్.వెంకటయ్య, శోభారాజే, శేషకుమార్, సత్యం సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.






సెప్టిక్ ట్యాంకు ఉన్న స్థలంలో బోర్డు పాతిన కాలనీవాసులు, బోర్డు తొలగించిన కబ్జాదారులు

# గోల్డెన్ హైట్స్ కాలనీలో ఖాళీ స్థలం కబ్జాకు యత్నం

**రాజేంద్రనగర్, జూన్16(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీలో సెప్టిక్ ట్యాంకు కోసం వదిలిన స్థలాన్ని కొందరు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెప్టిక్ ట్యాంకు స్థలంలో తాము బోర్డు పాతగా దానిని కబ్జాదారులు తొలగించారని గుర్తు చేస్తున్నారు. హుడా లే అవుట్ ఉన్న స్థలంలో బై నెంబర్ వేసి ఇంటి పత్రాలు సృష్టించారని ఇది రెవెన్యూ చట్టాలకు విరుద్ధమన్నారు. కబ్జాదారులకు స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి,ఓ పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపించారు.గజం రూ.70 నుంచి రూ.80 వేలు ఉన్నా గోల్డెన్ హైట్స్ కాలనీ ప్రాంతంలో కబ్జాదారులు ఆటలు సాగనివ్వ వద్దన్నారు. ప్రస్తుతం సెప్టిక్ ట్యాంకును కబ్జా చేశారని ఊరుకుంటే పార్కు స్థలాలను కూడా కబ్జా చేసే ప్రమాదం ఉందని వాపోయారు.

# నీట్‌పై మాట్లాడరేం?

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఆయన కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు ఆదివారం బహిరంగలేఖ విడుదల చేశారు. కష్టపడి చదివి డాక్టర్ కావాలని కలలుగన్న విద్యార్థులపై, వారి తల్లిదండ్రుల ఆశలపై నీట్ వ్యవహారం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. బీహార్‌లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. ప్రతీసారి విద్యార్థులతో పరీక్షాపే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించే ప్రధాని మోదీ కీలకమైన నీట్ పరీక్షపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అంతా సవ్యంగానే జరిగిందంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు నీట్ వ్యవహారంలో ఒకరిపైనా ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకే పరీక్ష కేంద్రం నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఏకంగా 720 మారులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతుందని ఆయన ఉదహరించారు. ఒక మారు తేడాతోనే విద్యార్థుల ర్యాంకులు మారిపోతాయని, ఎంతోమంది అవకాశాలు కోల్పోతారని గుర్తుచేశారు. ఫలితాలను 10 రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాలరోజే ప్రకటించడం కూడాఅనేక సందేహాలకు తావిచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

### గ్రేస్ మార్కులు కలపడమేంటి?

ఈ ఏడాది నీట్‌లాంటి పరీక్షల్లో గ్రేస్ మార్కులు కలపడమేమిటి అని కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ఏడాది 1,563 మందికి గ్రేస్ మారులు కలిపినట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)నే చెప్పిందని తెలిపారు. ఆ విద్యార్థులకే ఎందుకు గ్రేస్ మారులు ఇచ్చారో, దానికి ఏ ప్రాతిపదికను తీసుకున్నారో స్పష్టం చేయడం లేదని చెప్పారు. ౦4, -1 విధానం ఉండే ఈ ఎగ్జామ్‌లో సాధ్యంకాని విధంగా కొంతమంది విద్యార్థులకు 718, 719 మారులు రావడం కూడా మొత్తం గ్రేస్ మారుల విధానంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. గ్రేస్ మారులు పొందిన విద్యార్థులకు వాటిని తొలగించి మళ్లీ ఎగ్జామ్ రాయిస్తామని, లేదంటే గ్రేస్ మారులు లేకుండా ఉన్న ర్యాంకింగ్‌నే జత చేస్తామంటూ ఎన్టీఏ పూటకో మాట మాట్లాడుతున్నదని మండిపడ్డారు. ఒక గ్రేస్ మారుల అంశమే కాకుండా నీట్ పేపరే లీకైందంటూ వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని స్పష్టంచేశారు.

గ్రేస్ మారులు, పేపర్ లీకేజీ ఆరోపణల కారణంగా నీట్ రాసిన తెలంగాణ విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగినా వారి తరఫున బీఆర్ఎస్ పోరాడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో మన విద్యార్థుల తరఫున రాష్ట్ర ఎంపీలు చొరవ తీసుకోవాలని, దీనిపై సమగ్ర విచారణకు కేంద్ర సరారుపై ఒత్తిడి తేవాలని కోరారు. ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పాత్రపైనా అత్యున్నత దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కేంద్రాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో సూచించారు.








డాక్టర్ రాహుల్ మ్యాడం ను అభినందిస్తున్న ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ గౌతమ్ కలహస్తి, డాక్టర్ రాహుల్ మ్యాడంను అభినందిస్తున్న తల్లిదండ్రులు కళాశ్రీ(రమ) - మ్యాడం రామేశ్వర్ రావు

# అమెరికాలో కార్డియాలజీ ఫెలోషిప్ అందుకున్న డాక్టర్ రాహుల్ మ్యాడంకు అభినందనల వెల్లువ

**హైదరాబాద్ సిటీ/ రాజేంద్రనగర్, జూన్16(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ అంబిఎన్స్ ఫోర్ట్ కాలనీ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వరరావు, కళాశ్రీ (రమ) దంపతుల చిన్న కుమారుడు డాక్టర్ రాహుల్ మ్యాడం అమెరికాలోని వర్జీనియా కామన్వెల్త్ యూనివర్సిటీ హాస్పిటల్ నుంచి కార్డియో ఫెలోషిప్ పూర్తి చేసి శనివారం జరిగిన కాన్వకేషన్ లో పట్టా అందుకున్నారు. ఆయనకు వర్జీనియా కామన్వెల్త్ యూనివర్సిటీ కార్డియో ఫెలోషిప్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ గౌతమ్ కళహస్తి డిగ్రీ పట్టాను అందజేశారు .

డాక్టర్ రాహుల్ మ్యాడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎంసెట్ లో స్టేట్ టాపర్ గా నిలిచి కోఠి లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబీబీ ఎస్ పూర్తి చేశారు. అనంతరం అమెరికాలోని కెన్సాస్ సిటీ లో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ మిసోరీ లో జనరల్ మెడిసిన్ లో ఎండి చేశారు. ఆ సమయంలో కూడా డాక్టర్ రాహుల్ మ్యాడం కనబరిచిన ప్రతిభను గుర్తించిన యూనివర్సిటీ రీసెర్చ్ అవార్డును అందజేశారు. డాక్టర్ మ్యాడం రాహుల్ తర్వాత రెండు సంవత్సరాలు పాటు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్ వేనియాలో ఎలక్ట్రో ఫిజియాలజీ చదవడానికి అర్హత సాధించారు.

డాక్టర్ రాహుల్ మ్యాడంకు జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులు మ్యాడం కళాశ్రీ (రమ), మ్యాడం రామేశ్వరావులు పాల్గొన్నారు. తమ కుమారుడు అమెరికా దేశంలో ఉన్నత చదువులు అది కూడా వైద్య విద్యలో కార్డియో ఫెలోషిప్ అందుకోవడం సంతోషంగా ఉందని మ్యాడం రామేశ్వరరావు , కళాశ్రీ లు అన్నారు.

# ఆగస్టు 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలు..

**హైదరాబాద్, జూన్ 16 (నమస్తే తెలంగాణ):** రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి, ఆగస్టు 1 నుంచి అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై రియల్‌ఎస్టేట్‌రంగం ప్రముఖులు, మార్కెట్ నిపుణులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవాలని భావించడం సమంజసమే అయినా, ప్రస్తుతం రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం పరిస్థితిని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని హితవు చెప్తున్నారు. చార్జీలు పెంచే ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నది. అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు సమావేశం నిర్వహించి, భూముల మార్కెట్ విలువల సవరణపై చర్చించనున్నారు.

తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, సెజ్‌లు, ఇతర వాణిజ్య కార్యకలాపాలు ఎక్కువగా ఉండి, భూముల ధరలు క్రమంగా పెరుగుతున్న, తగ్గుతున్న గ్రామాలను గుర్తిస్తారు. జాతీయ, రాష్ట్ర రహదారుల కు సమీపంలో ఉన్న గ్రామాలను ప్రత్యేకంగా పరిగణిస్తారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయేతర భూముల బహిరంగ ధరలను లెకలోకి తీసుకుని మారెట్ విలువను సవరిస్తారు. వ్యవసాయ భూములకు సంబంధించి రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుంచి వివరాలు సేకరించి ధరలను సవరిస్తారు. పట్టణ ప్రాంతాల్లో.. వాణిజ్య ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కాలనీలు, వసతులు, అంతర్గత సదుపాయాలు, మౌలిక వసతులు వంటివి పరిగణనలోకి తీసుకొని ప్రాంతాలవారీగా విలువలను నిర్ణయిస్తారు. మారెట్ విలువల సవరణను ఈ నెల 23 నాటికి పూర్తి చేస్తారు. ఆ తర్వాత అభ్యంతరాలు ఏమైనా ఉంటే 25వ తేదీ వరకు సమీక్షిస్తారు. ఆ తర్వాత కమిటీ ఆమోదం కోసం పంపుతారు. ఈ నెల 29న కమిటీ ఆమోదం తెలిపిన తర్వాత.. సవరించిన విలువలను జూలై 1న వెబ్‌సైట్‌లో ప్రచురిస్తారు. జూలై 20 వరకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. వాటి ఆధారంగా ధరల్లో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే చేసి.. జూలై 31న వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. ఆ మరుసటి రోజు నుంచి.. అంటే ఆగస్టు 1 నుంచి సవరించిన ధరలు అమల్లోకి రానున్నాయి. స్టాంపు డ్యూటీ పెంచుతారా? లేదా? అనేదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. ప్రస్తుతం మార్కెట్ విలువలో స్టాంపు డ్యూటీ 5.5



శాతంగా ఉన్నది. దీనికి ట్రాన్స్‌ఫర్ డ్యూటీ 0.5%, రిజిస్ట్రేషన్ చార్జీలు 1.5% కలిపి రిజిస్ట్రేషన్ ఫీజు మార్కెట్ విలువలో 7.5 శాతంగా ఉన్నది.

### కొంతకాలం ఆగితే నయం

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రియల్‌ఎస్టేట్ రంగంపై ప్రభావం పడే అవకాశం ఉన్నదని వ్యాపారులు, మార్కెట్ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో భూముల విలువ బాగా పెరిగినప్పుడో, క్రయవిక్రయాలు జోరుమీద ఉన్నప్పుడో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ప్రభావం కనిపించదని చెప్తున్నారు. కానీ, రాష్ట్రంలో గత ఏడాది సెప్టెంబర్ నుంచి వరుసగా ఎన్నికలు, కొత్త ప్రభుత్వాలు, ఎన్నికల కోడ్ వంటి పరిణామాలు, ఇతర కారణాలతో రియల్‌ఎస్టేట్ రంగం స్తబ్దుగా ఉన్నదని అంటున్నారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి రెండు నెలల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్య సగటున 23% తగ్గుదల నమోదైందని ఉదహరిస్తున్నారు. గత మూడు నెలల్లో గమనించినా 20% తగ్గుదల ఉన్నదని వివరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెంపు సరైన నిర్ణయం స్పష్టం చేస్తున్నారు. సాధారణంగా పిల్లల పై చదువుల కోసం ఆస్తుల విక్రయం, పిల్లల చదువులపై పెట్టుబడి పూర్తయితే కొత్త ఆస్తుల కొనుగోలు, సెలవుల నేపథ్యంలో కుటుంబాలకు ఎక్కువగా తీరిక సమయం దొరకడం తదితర కారణాల వల్ల మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో లావాదేవీలు అత్యధికంగా ఉంటాయని చెప్తున్నారు. ఇలాంటి సమయంలో తిరోగమనం నమోదవడం మంచి సంకేతం కాదని హితవు చెప్తున్నారు. కాబట్టి మార్కెట్‌కు జోష్ వచ్చేలా చేసి, ఆ తర్వాత ధరలు సవరించాలని సూచిస్తున్నారు. లేదంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### ఆదాయ లక్ష్యం.. 21 వేల కోట్లు?

మార్కెట్ ధరలను కనిష్ఠంగా 20%, గరిష్ఠంగా 40% వరకు సవరించే అవకాశం ఉన్నది తెలుస్తున్నది. ఈ నెల 18వ తేదీ నుంచి ఆర్థిక మంత్రి వివిధ విభాగాల అధిపతులతో బడ్జెట్ సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పెంచబోయే ధరలకు అనుగుణంగానే అంచనాలు రూపొందించాలని ఆదేశాలు జారీ అయినట్టు తెలిసింది. గత ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూ.18,500 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఈసారి మార్కెట్ ధరల సవరణ నేపథ్యంలో ఆదాయ లక్ష్యం రూ.21 వేల కోట్ల వరకు ఉండొచ్చని చెప్తున్నారు. నిరుడు రూ.14,295 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది కనీసం రూ.19-20 వేల కోట్ల వరకు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం.

# త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్..

(మొదటి పేజీ తరువాయి)

బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు.తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని ఆమె అభిప్రాయపడ్డారు.

త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం' అని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# ఒకేసారి మాఫీ

(మొదటి పేజీ తరువాయి)

రుణమాఫీని విడతల వారీగా కాకుండా ఒకేసారి చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో విడతకు రూ.25 వేల చొప్పున నాలుగు విడతల్లో రూ.లక్ష మాఫీ చేసినప్పటికీ పలు ఇబ్బందులు తలెత్తాయి. అసలు రుణంలో నుంచి కొంత మొత్తాన్ని మాఫీ చేయగా, మిగిలిన రుణానికి వడ్డీ పడింది. దాంతో ప్రభుత్వం చెల్లించింది కేవలం వడ్డీలకే సరిపోయింది తప్ప.. రైతులకు పెద్దగా న్యాయం జరగలేదు. దీనిపై అనేక విమర్శలు వచ్చాయి. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేయాలని యోచిస్తోంది.

అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందనే అభిప్రాయంలో ఉంది. ఇక, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంలో అనర్హులుగా ఉన్నవారికి రుణమాఫీ అందించాలా? లేదా? అన్నదానిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పీఎం కిసాన్‌లో కేంద్ర ప్రభుత్వం అందించే సాయం.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతోపాటు ఆదాయపు పన్ను చెల్లించేవారికి అందడంలేదు. దీంతో రుణమాఫీ విషయంలోనూ అదే విధానాన్ని అమలు చేస్తే ఎలా ఉంటుందన్న విషయాన్ని పరిశీలిస్తోంది. వీటన్నింటిపైనా కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు ఖరారు చేయనుంది.



## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉమామహేశ్వరి రెడ్డి

**రాజేంద్రనగర్,జూన్16(నమస్తే ఉదయం):**
చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర నాయకులు,జనహిత వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు ఉమామహేశ్వరి రెడ్డి ఆయన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దుర్గామత అమ్మవారి కుంకుమ పెట్టి శక్తి కంకణధారణ చేసి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి సన్మానించారు.తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.కొండాని కలిసిన వారిలో పెంటయ్య,చక్రపాణి పంతులు,రాంరెడ్డి,శ్రీపాల్ రెడ్డి, అంజన్,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపురి రోడ్డు సమస్య పరిష్కరిస్తా

### - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**గండిపేట, జూన్16(నమస్తే ఉదయం):**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ కాలనీవాసులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పార్లమెంట్ సభ్యుడు కొండా



ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి రోడ్డు సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న మణికొండ అల్కాపురి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు

విశ్వేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కాలనీకి ఆహ్వానించి తమ కాలనీ నుండి ఔటర్ రింగ్ రోడ్డు కు అనుసంధానం రోడ్డుకు ఇబ్బందిగా ఉన్న రక్షణ శాఖ స్థలం విషయంపై వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి రోడ్డు సమస్యను వివరిస్తూ పరిష్కరించాలని కోరారు. అందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాలనీవాసులు తన దృష్టికి తీసుకువచ్చిన రోడ్డు సమస్యను రక్షణ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు టి అంజన్ కుమార్, కాలనీవాసులు, స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో భారీగా గంజాయి చాక్లెట్ల ప్యాకెట్లు పట్టివేత..

**శంషాబాద్,జూన్16(నమస్తే ఉదయం):**
ఉత్తరప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. డ్రగ్స్ కట్టడిలో భాగంగా ప్రతి శనివారం రాత్రి శంషాబాద్ ప్రాంతాల్లో జరిగే పార్టీలు,ఈవెంట్‌లపై ఎక్సైజ్ పోలీసులు,డీటిఎఫ్ ఫోర్స్ తనిఖీలు నిర్వహిస్తారు.ఈ తనిఖీల్లో భాగంగా రూ.7 లక్షల



విలువం చేసే 1.65 కేజీల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి.ద్విచక్ర వాహనంపై నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన బియాస్ టూ వీలర్ పై అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు.వాహనంతోపాటు ఆతడి వద్ద ఉన్న చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా వైస్ చైర్మన్ బీసం జయమ్మ రాధాకృష్ణారెడ్డి మనుమరాలు డోలారోహణం

**కొత్తకోట, జూన్ 16(నమస్తే ఉదయం):**
కొత్తకోట పురపాలక సంఘం వైస్ చైర్మన్ బీసం జయమ్మ రాధాకృష్ణారెడ్డి మనుమరాలు డోలాహరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్‌లో జరిగిన మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ రాధాకృష్ణారెడ్డి మనుమరాలు డోలాహరణ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లాపరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ,వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి ,



డోలారోహణం ఫంక్షన్‌లో పాల్గొన్న మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి

అడ్డాకుల వైఎస్ ఎంపీపీ రాధిక కొత్తకోట మాజీ ఉపసర్పంచ్ ఎం.అనసూయమ్మ లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## దాతలు మా కుమారుని బ్రతికించండి

**కూలి పనులకు వెళ్లొస్తుండగా రోడ్డు ప్రమాదం**

**తలకు తీవ్రమైన గాయంతో కోమాలోకి వెళ్లిన వడ్డే రవి**

**ఆపదలో ఉన్నాం..**

**ఆదుకోండని తల్లిదండ్రులు వెంకటమ్మ చంద్రయ్య లు వేడుకోలు**

**కనీసం వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో వృద్ధ దంపతులు**

**రూ.2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా**

**గూగుల్ పే & ఫోన్ పే నెంబర్ 9346078910, 9912646418**








**షాద్ నగర్ (జిల్లేడు చౌదరి) గూడెం,జూన్16(నమస్తే ఉదయం):**
వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడానికి కూలి పనులకు వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదంలో జిల్లేడు చౌదరి గూడెం మండలం రావిర్యాల గ్రామానికి చెందిన వడ్డే రవి అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రిలో కోమా స్టేజ్ లో ఉన్నాడు.రెక్కాడితే కానీ డొక్కాడని వృద్ధ తల్లిదండ్రులు కొడుకు పై ఆధారపడి జీవిస్తున్నారు.కుమారుడు షాద్ నగర్లో అడ్డ కూలికి వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న బైకు బలంగా ఢీ కొట్టింది దీంతో కనీస వైద్య ఖర్చులు సైతం తల్లిదండ్రులు భరించే స్థితిలో లేరు.పూర్తిగా కొడుకు సంపాదన పైనే ఆధారపడి ఉంటున్నారు.ఇలాంటి స్థితిలో కొడుకు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండడంతో ఆ తల్లిదండ్రులు దిక్కులేని స్థితి.

## యువత బానిసలు కావోద్దు...

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**సాక్షిత్ రెడ్డి మెమోరియల్ టోర్నమెంట్ లీగ్ 2**

**టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం:**

**నాగర కుంట నవీన్ కుమార్ రెడ్డి**

**షాద్ నగర్,జూన్ 16(నమస్తే ఉదయం):**
యువతకు క్రీడలవల్ల మానసిక శారీర ఎదుగుదలకు తోడ్పడు తుందని, క్రీడల ద్వారా యువత చెడు అలవాట్లకు దూరం అవుతారని ఇలాంటి చెడు అలవాట్లకు బానిసలు కావద్దని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.సక్షిత్ రెడ్డి మెమోరియల్ టోర్నమెంట్ లీగ్ 2 విజేతలకు ఆదివారం స్థానిక ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి లక్ష్మీ దంపతులు బహుమతి ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా టోర్నమెంటులో గెలుపొందిన స్ట్రైకర్స్ టీంకు 25వేల మనీ ప్రైస్‌ను కెప్టెన్ మహేష్‌కు అందజేశారు. అదేవిధంగా రన్నర్ విజేత వారియర్స్ టీం కెప్టెన్ కరుణాకర్ కు 15వేల మనీ ప్రైస్ అందించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మద్యం,మారకద్రవ్యాల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,క్రీడల ద్వారా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమన్నారు.



ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కరుణాకర్ రెడ్డి,వినయ్ రెడ్డి,ప్రేమ్ గౌడ్,సాయికుమార్,ఎంపిటిసి మాధవి రవీందర్,మొదళ్ళగుడ మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గం తాజా మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ షఫీ,వార్డు మాజీ వార్డు సభ్యులు అబ్బాస్,శీను,రాజు, సునీత, భాగ్యమ్మ,యాదమ్మ శ్రీరామ్,ఆంజనేయులు గౌడ్,మామిడిపల్లి మాజీ ఉపసర్పంచ్ హనుమంత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ,వెంకటేశ్వర రెడ్డి,రఘుపతి రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి,అష్రఫ్, రామచంద్రయ్య, రామ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,వహాబ్ రవీందర్ రెడ్డి,రమేష్ గౌడ్,ప్రభాకరరెడ్డి, హైదర్ ఖాన్,కృష్ణ గౌడ్,కుమ్మరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు**

**రాజేంద్రనగర్,జూన్16(నమస్తే ఉదయం):**
శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.పూర్వ విద్యార్థులు దాదాపు 17 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు.ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ,విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించి సత్కరించారు.ప్రస్తుతం వారు స్థిర పడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...గత 17 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని,వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు.విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.17 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి,జెడ్ పిహెచ్ ఎస్ ప్రిన్సిపాల్ కిషన్ నాయక్, ఉపాధ్యాయులు నిరంజన్,అశోక్ కుమార్, మల్లయ్య,నర్సింహాచారి, ఇస్మైల్, కృష్ణ మూర్తి, ప్రసన్న లక్ష్మి,లోహాలక్ష్మి, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సభ్యుల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలి


**సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కురుమ**

**బండ్లగూడ కార్పొరేషన్ కురుమ సంఘం సమావేశం.**

**బండ్లగూడ, జూన్ 16(నమస్తే ఉదయం):**
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సమావేశం ఆదివారం సంధ్యా నగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కురుమ మాట్లాడుతూ సంఘంలోని సభ్యులంతా సంఘం అభివృద్ధికి మరింత చొరవ చూపాలని కోరారు. బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తుల అందరిని సంఘం లో సభ్యులుగా చేర్చాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమానికి విధిగా హాజరు కావాలన్నారు. ప్రధాన కార్యదర్శి కె లక్ష్మణ్ మాట్లాడుతూ జూలై నెల నుండి ప్రతినెల సంఘం సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రతినెల సంఘం సభ్యులు ఈ సమావేశాలకు హాజరు కావాలన్నారు.



ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మల్లేష్ కురుమ,కార్యదర్శి బి. బాబురావు కురుమ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కే సత్యనారాయణ కురుమ, సభ్యులు జగదీష్ కురుమ,కృష్ణయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 15న 'డబుల్ ఇస్మార్ట్'

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్ చిత్రానికి సీక్వెల్‌తో తిరిగి వస్తున్నారు. మేకర్స్ ఈరోజు సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. సినిమా విడుదలకు ఇండిపెండెన్స్ డే పెర్ఫెక్ట్ టైమ్. గురువారం సెలవు కాగా, సోమవారం (రక్షాబంధన్) మరో హోలీ డే కూడా సినిమాకు కలిసిరానుంది. పవర్ ఫుల్ రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ పవర్-ప్యాక్డ్ అవతార్‌లో విభూతి ధరించి కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ లో ఒక శివలింగం, కాగడ ని చూడవచ్చు.

ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసిన మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో ముందుకు వస్తారు. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ప్రీక్వెల్‌కి డబుల్ ఇస్మార్ట్ సినిమా డబుల్ మ్యాడ్ నెస్ తో ఉండబోతుంది. పూరి జగన్నాథ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. రామ్ డబుల్ ఇస్మార్ట్‌ని డబుల్ స్కిల్స్ తో అదరగొట్టారు. సంజయ్ దత్ విలన్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్. మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని జియానెలి సినిమాటోగ్రాఫర్‌లు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.



### ఆ పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే

# 'కన్నప్ప'ని తీశాం..

**- డా.మోహన్ బాబు**


విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప'ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మేరకు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..డా.మోహన్ బాబు మాట్లాడుతూ..లి 'కన్నప్ప ఏ తరానికి అయినా కొత్తగానే ఉంటుంది. భక్తి భావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసతో నిర్మించాం. భారత దేశంలోని నాలుగు మూలల ఉన్న మహా నటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. శరత్ కుమార్ తీసిన పెదరాయుడు సినిమాను నేను తీశాను. ఎలాంటి పాత్రనైనా అవలీలగా శరత్ కుమార్ పోషించగలరు. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు. అన్ని రకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణంరాజు గారితో మాట్లాడాం. విష్ణు కోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే.. ప్రభాస్ కోసం రాసుకున్న కథను కూడా కృష్ణంరాజు గారు ఇచ్చేశారు. మేం మున్ముందు ఇంకా ఎన్నో ఈవెంట్‌లు నిర్వహిస్తాం. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా.. కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి' అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ..లి ' 'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ఆడియెన్ భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్‌ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంత మందిని ఇక్కడకు పిలిచాను. 2014లో కన్నప్ప జర్నీ ప్రారంభమైంది. 2015లో నేను కన్నప్పని డెవలప్ చేస్తూ వెళ్తుంటే.. తణికెళ్ల భరణి గారు పూర్తిగా నాకే అప్పగించారు. నా దైవం, నా తండ్రి మోహన్ బాబు గారు, విన్ని, వినయ్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే కన్నప్పను తెరపైకి తీసుకు రాగలిగాను. టీం సెట్ కాలేదు కానీ.. లొకేషన్ల కోసం వేట ప్రారంభించాను. శివుడు పర్మిషన్ ఇస్తే తీయడానికి రెడీగా ఉండాలనే అంతా సెట్ చేసి పెట్టుకున్నాను. గత ఏడాది ఆ శివుడు పర్మిషన్ ఇచ్చారు. మేం సినిమాను తీశాం. ఆయన ఆశీస్సుల వల్లే సినిమాను తీయగలిగాం. కన్నప్ప మైథాలజీ కాదు.. కన్నప్ప మన చరిత్ర. కట్టు కథ అంటే నమ్మకండి.. రెండో శతాబ్దంలో జరిగిన కథ.అని అన్నారు.

# జూన్ 21న ఉపేంద్ర ఏ ట్రైలర్ లాంచ్

ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై స్టార్ హీరో ఉపేంద్ర నటించిన ఏ(A) చిత్రం తెలుగులో 4కేలో గ్రాండ్ రీరిలీజ్‌కు ముస్తాబు అవుతుంది. జూన్ 21వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో రీరిలీజ్ చేస్తున్న సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు నిర్మాతలు. ఈ వేడుకలో చిత్ర హీరో ఉపేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. చందు ఎంటర్ టైన్మెంట్ స్థాపకులు లింగం యాదవ్ మాట్లాడుతూ.. ముందుగా రీరిలీజ్ చిత్రాలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ఛత్రపతి, యోగి లాంటి బ్లాక్ బస్టర్ మూవీలను రీరిలీజ్ చేశామని, ఈ సందర్భంగా ఉపేంద్ర నటించిన ఏ సినిమాను సైతం రీరిలీజ్ చేయాలనే సంకల్పం ఎప్పటి నుంచో ఉందని పేర్కొన్నారు. ఏ చిత్రం అంటే తనకు ఎప్పటి నుంచో చాలా ఇష్టమని లింగం యాదవ్ వెల్లడించారు. మూవీ కోసం బెంగళూరు వెళ్లి హీరో ఉపేంద్రను కలిసినప్పుడు ఆయన స్పందించిన తీరు అభిమాని అయిపోయానని చెప్పారు. అడిగిన వెంటనే దేవుడిలా వరం ఇచ్చారని ఉపేంద్ర గొప్పతనాన్ని కొనియాడారు. ఇక ఏ చిత్రాన్ని జూన్ 21 థియేటర్లో చూసి ఎంజాయ్ చేయండి అని పేర్కొన్నారు. నిర్మాత సైదులు మాట్లాడుతూ.. లింగం యాదవ్ ఈ సినిమా గురించి చెప్పినప్పుడు వెంటనే హీరో ఉపేంద్రను కలువడానిక బెంగళూరు వెళ్లి అన్ని రైట్స్ తీసుకున్నామని తెలిపారు. అడిగిన వెంటనే ఆయన స్పందించిన తీరు చూసి ఆశ్చర్యం వేసిందని ఆయన



మంచితనం ఏంటో ఆరోజు తెలిసిందని నిర్మాత సైదులు చెప్పారు. ఈ సినిమా కోసం ఒక బైట్ ఇవ్వండి సర్ అంటే ఏకంగా హైదరాబాద్‌కే వచ్చి స్వయంగా మాట్లాడుతా అని చెప్పడం ఆశ్చర్యం వేసిందని అన్నారు. జూన్ 21 విడుదల కాబోతున్న ఏ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.





వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్ కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ "తుఫాన్" చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురానున్నారు. ఈ రోజు "తుఫాన్" ఫస్ట్ సింగిల్ 'తుఫాన్ లా' రిలీజ్ చేశారు. 'తుఫాన్ లా' పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. హైమత్ మహమ్మద్ పాడారు. విజయ్ ఆంటోనీ, అచ్చు రాజమణి సంగీతాన్ని అందించారు. ' ఈ వాన నీలో ఈ క్షణం ఓ హోరై కురిసెనా.. పదే పదే ఆవేదనే నిన్నే వేధించెనా...నువ్వు నువ్వుగానే ఉన్న నీలో ఏదో యుద్ధమా..మాటలాడకున్న గుండెలోన ఇంత శబ్దమా..ఈ నిప్పు వానలే మరింత రాలేనురా, ఆ నొప్పె రేగుతూ ప్రళయాన్ని దాటేనురా, నిన్ను కాల్చుతున్న జ్వాలలన్నీ ఆర్పివేసి రా, తుఫానులా..' అంటూ సాగుతుందీ పాట. హీరో క్యారెక్టరైజేషన్‌లోని సంఘర్షణను వివరిస్తూ ఈ పాటను రూపకల్పన చేశారు.



## 'భలే ఉన్నాడే' సెకెండ్ సింగిల్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైనఈ సినిమా ఫస్ట్, ఫస్ట్ సింగిల్, టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ భలే ఉన్నాడే సెకండ్ సింగిల్ సెట్ అవుతుందా పెయిరు సాంగ్ ని విడుదల చేశారు. సక్సెస్ ఫుల్ కంపోజర్ శేఖర్ చంద్ర ఈ సాంగ్ ని మ్యాజికల్ మెలోడీగా కంపోజ్ చేశారు. కపిల్ కపిలన్ ప్లజెంట్ వోకల్స్ తో సాంగ్ కి మరింత ఫీల్ గుడ్ వైబ్ ని యాడ్ చేశారు. కృష్ణకాంత్ రాసిన లిరిక్స్ ఎట్రాక్టివ్, మీనింగ్ ఫుల్ గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ ని యూనిక్ గా ప్రజెంట్ చేసిన విధానం క్యురియాసిటీని పెంచింది. నగేష్ బానెల్లా ఈ చిత్రానికి డీవోపీగా పని చేస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివ కుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. బి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.




## 'రారాజా' టీజర్

సుగి విజయ్, మౌనిక మగులూరి హీరో హీరోయిన్స్ గా నటించిన చిత్రం రా రాజా. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ పై బి. శివప్రసాద్ స్వీయా నిర్మాణ దర్శకత్వం వహించారు. తాజాగా హీరో అల్లరి నరేష్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. నిమిషన్నర నిడివి గల టీజర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. క్యారెక్టర్ ని చూపించకుండా, ఒక్క డైలాగ్ కూడా లేకుండా కట్ చేసిన ఈ ట్రైలర్ హారర్ సస్పెన్స్ ఎలిమెంట్స్ తో టెర్రిఫిక్ అనిపించింది. విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా వున్నాయి. దర్శకుడి కాన్సెప్ట్, టేకింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. మొత్తనికి టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. టీజర్ లాంచ్ సందర్భంగా హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ పై శివప్రసాద్ దర్శకత్వం వహించిన రారాజా సినిమా టీజర్ ని లాంచ్ చేయడం ఆనందంగా వుంది .డైరెక్టర్ కథ చెబుతున్నంత సేపు చాల ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. ఇందులో నేను చాల ఎగ్జైట్మెంట్ గా ఫీల్ అయ్యే విషయం ఏంటంటే దీనిలో నటించిన ఇరవై నాలుగు క్యారెక్టర్స్ ఎవరి ఫేస్ లు కనిపించకపోవడం. అదే విషయం డైరెక్టర్ ని అడిగితే చూస్తున్నంత సేపు ఏ ఆడియన్ కూడా ఎంగేజ్ మిస్ అవ్వడు, వింటున్నంత సేపు మీరు ఎలా ఫీల్ అయ్యారో అలాగే ప్రతి ఒక్కరూ ఫీల్



అవుతారు అని చెప్పారు.

A.I జనరేషన్‌లో కూడా అసలు మొహాలు కనిపించకుండా సినిమా ఎలా తీశారు..ఆ ఒక్క రీజన్ కోసం అయినా త్వరగా చూడాలని ..సినిమా విడుదల కోసం ఎదురు చూస్తున్నాను. ఈ సినిమా కచ్చితంగా ట్రెండ్ సెట్ చేస్తుందని నాకు అనిపిస్తోంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్' చెప్పారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తుండగా రాహుల్ శ్రీవాత్సవ్ డీవోపీగా పని చేస్తున్నారు. ఉప్పు మారుతి ఎడిటర్ కాగ, రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్. యాక్షన్ నందు మాస్టర్.


**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.